క్లుప్తంగా

ఏఎంసీ డైరెక్టర్‌గా బొబ్బా వెంకటరెడ్డి


బొబ్బ వెంకటరెడ్డి

వెలిగండ్ల: కనిగిరి ఏఎంసీ డైరెక్టర్‌గా మండలంలోని రామగోపాలపురం గ్రామానికి చెందిన బొబ్బ వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. కనిగిరి ఏఎంసీ కార్యాలయంలో బుధవారం డైరెక్టర్‌గా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

సీపీఐ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

కనిగిరి రూరల్: సీపీఐ శ్రేణులు, కార్యకర్తలు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని సైనికుల్లా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు జి. ఈశ్వరయ్య అన్నారు. స్థానిక కలాం కళాశాలలో మంగళవారం కనిగిరి డివిజన్ స్థాయి సీపీఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో బీజేపీ చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ కార్యకర్తలు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సీపీఐ నాయకులు సయ్యద్ యాసీన్, వై రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి, జీపీ రామారావు, పోతుల ప్రభాకర్, ఆర్ కరుణానిధి, పెద మస్తాన్, కోటేశ్వరరావు, గుజ్జుల బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి

హనుమంతునిపాడు: కనిగిరి ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీరానికి, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించే వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలకు మండల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు భారీగా తరలి రావాలని పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ


విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

సీఎస్‌పురం(పామూరు): యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 227 మంది పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ చేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జవంగుల వెంకట్రావు, కార్యదర్శి పాదుషా మాట్లాడుతూ దాతలు పసుపులేటి అనూష, కటకం వెంకట సత్యనారాయణ, పాలుగుళ్ల లక్ష్మి, సయ్యద్ రహిమాన్, షేక్.పాదుషా, ఎంఎస్‌వీ ప్రసాద్, జి.లక్ష్మీనారాయణ సాయంతో వాటిని ఆయా పాఠశాలల హెచ్ఎం చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు.

ఇంటింటికీ మెరుగైన వైద్య సేవలు


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కావ్య

జరుగుమల్లి: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జరుగుమల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కావ్య తెలిపారు. మండలంలోని చింతలపాలెం గ్రామంలో మంగళవారం 56 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రేపు సీఎం జన్మదిన వేడుకలు

కందుకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు షేక్ రఫీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొంటారని, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయాలి

కనిగిరి రూరల్: పదో తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు, నైపుణ్యం సాధించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎస్ లక్ష్మానాయక్ అన్నారు. స్థానిక సహాయ సాంఘిక సంక్షేమశాఖ ప్రభుత్వ బాలికల వసతిగృహంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ క్యాంప్ నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో భయపడకుంగా ప్రణాళికాబద్ధంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, సంక్షేమ శాఖ అధికారులు ఇ రాజేశ్వరమ్మ, పి.శివనాయక్, ప్రిన్సిపాల్ వీవీ రమణయ్య, స్వామిరెడ్డి, అన్ని వసతి గృహాల సంక్షేమ అధికారులు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థులు మేధా శక్తిని పెంపొందించుకోవాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


సైన్స్ ప్రదర్శనలను వీక్షిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే, ఎస్టీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక చింతలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వైద్య విజ్ఞానిక ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం హెచ్ఎం కేవీ రామశర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, విద్యా దీవెన, గోరు ముద్ద, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి విద్య చేరువ కావాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమన్నారు. సైన్స్ ప్రదర్శనలు విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందిస్తాయన్నారు. డిప్యూటీ డీఈఓ చంద్రమౌళిశ్వరరావు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో ఏకగ్రాత, విజ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సైన్స్ ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే బుర్రా చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. తొలుత ఎమ్మెల్యే బుర్రా విద్యార్థుల సైన్స్ ప్రయోగాలను పరిశీలించారు. అనంతరం సైన్స్ పదర్శనకు సహకరించిన దాతలు సిండికేట్ గోపాల్, వరా సింగారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, నక్కా రామకృష్ణాలను డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, విశ్రాంత ఎంఈఓ మస్తాన్‌వలి, ఎం రామసుబ్బారెడ్డి, పాపసాని కృష్ణారెడ్డి, పి కృష్ణారెడ్డి, పాపసాని శ్రీనివాసులరెడ్డి, చంద్రమౌళిశ్వరరెడ్డి, మూలె శ్రీనువాసులరెడ్డి(ఎంఎస్)లను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంఈఓ యుపీ నారాయణరెడ్డి, విశ్రాంత ఎంఈఓలు నాగిరెడ్డి, మస్తాన్‌వలి, హెచ్ఎంలు కలువ విజయలక్ష్మి, అద్దంకి రంగబాబు, కేవీ వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీకృష్ణా, బి.పిచ్చిరెడ్డి, రామకృష్ణ, సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, డాక్టర్ రసూల్, దాసరి మురళీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. గాలి కాలుష్యం, జీవ వైవిధ్యం, కోత వల్ల పంటన ష్టం, వేసవి కాలం, డిప్ ఇరిగేషన్, పొగమంచు నిర్మూలన, సహజ ఎరువుల తయారీ వంటి ప్రాజెక్టులను ప్రదర్శించారు. హనుమంతునిపాడు, పెద్దగొల్లపల్లి, మహమ్మదాపురం, చిన్నముప్పళ్ళపాడు, కేజీబీ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సైన్సు ప్రాజక్టులకు బహుమతులు అందజేశారు. ఎంఈఓలు జి.పెద్దిరాజు, ఎస్.రమణయ్య, హెచ్ఎంలు జీవీ సురేష్‌బాబు, బొబ్బరాజు సుబ్బారావు, కుడారి రామోహన్‌రావు, కేశవరావు, నారాయణరెడ్డి, అధిదులు మాలకొండయ్య, ఎస్.ప్రభాఖర్‌రావు, తదితరులున్నారు.

భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

జరుగుమల్లి: విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ బత్తల నాగేంద్ర వదన్ సూచించారు. మంగళవారం జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. 9వ తరగతి విద్యార్థి కె.నితీష్, కె.బిట్రగుంట కేజీబీవీ 8వ తరగతి విద్యార్థి వి.నెజీమా మార్వెల్, పచ్చవ జెడ్పీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు కె.మురళి, ఎం. రాజేష్, కామేపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు జి.వీరనారాయణమ్మ, జి.జగదీశ్వరి రూపొందించిన ప్రాజెక్టులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఉపాధ్యాయ ప్రదర్శనలో చెక్ మేథమాటిక్స్ ఫార్మలా అనే అంశానికి కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కె.ఆదాం ఎంపికయ్యారు. ఎంఈఓ-2 డి.శ్రీనివాసరావు, ఇన్‌చార్జి హెచ్ఎం ప్రసాదరావు, ఉపాధ్యాయులు జయంతి బాబు, మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

మర్రిపూడి: విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్‌ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు. మండలంలోని 7 ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. కూచిపూడి, మర్రిపూడి, గార్లపేట, చిలంకూరు పాఠశాలలకుఎ చెందిన ఎం నరేష్, ఎం వెంకీ, నాగార్జున, సాయి శరత్ మోహన్ రెడ్డి, యశ్వత్‌కుమార్, మణిదీప్‌కు ప్రథమ, ద్వితీయ, తృతీయ, వ్యక్తిగత బహుమతులను ఎంపీపీ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎంవీ రంగయ్య, ప్రసాద్‌రెడ్డి, ప్రదానోపాధ్యాయులు రెబ్బా వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ డి.శివరామయ్య, సర్పంచ్ కె.భాస్కర్, కోఆప్షన్ సభ్యులు కె.ఇజ్రాయిల్, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


హనుమంతునిపాడులో సైన్సు ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈఓలు


ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి


జరుగుమల్లిలో సైన్స్ ప్రాజెక్టులు పరిశీలిస్తున్న ఎంఈఓ నాగేంద్రవదన్

సీఎస్‌పురం(పామూరు): విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో మేధోశక్తి పెరుగుతుందని ఎంపీడీవో సీహెచ్.రామచంద్రరావు అన్నారు. విద్య, వైజ్ఞానిక మండల స్థాయి పోటీలు మంగళవారం మండలకేంద్రమైన సీఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పాఠశాల హెచ్‌యం ఎస్‌కే.ఖాదరున్నీసా బేగం అధ్యక్షతన నిర్వహించారు. ప్రదర్శనలో ప్రథమ స్థానం అంబవరం జీహెచ్ఎస్, ద్వితీయ స్థానం ఎంపీయూపీ చెన్నపునాయునిపల్లి, తృతీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ సీఎస్‌పురం విద్యార్థులు సాధించినట్లు ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి తెలిపారు.


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని పి.రాళ్లపల్లి సచివాలయ పరిధిలోని గణేశుని కండ్రిక, పులికుంట్ల గ్రామాల్లో మంగళవారం గడప గడపకూ మనప్రభుత్వం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుర్రా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాల గురించి వివరించారు. గ్రామానికి చెందిన కొందరు నివేశనా స్థలాలు ఇప్పించాలని, కాలనీలు మంజూరుచేయించాలని కోరారు. అదేవిధంగా మరికొందరు గ్రామాల్లో అంతర్గత సీసీరోడ్లు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తేగా ప్రస్తుతం సచివాలయ పరిధిలో గడప గడపకు కార్యక్రమం పూర్తయిన వెంటనే సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరవుతాయని, ఆ నిధులతో ప్రాధాన్యతా క్రమంలో సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి దరఖాస్తు చేసుకోనివారు, రాని వారు ఉంటే వెంటనే వారికి పథకాలు మంజూరు చేయించాలని అధికారులకు సూచించారు. పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు మంజూరయ్యేలా చూడాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మండల అధికారులు, సచివాలయ సిబ్బందికి సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకాలకు దూరం కాకుండా చూడాలని, సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా స్థానిక ప్రజాప్రతినిదులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని నాయకులకు సూచించారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇప్పటికే ఇచ్చిన హామీలను 95 శాతం పైగా అమలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోన సుదర్శనం, ఎంపీటీసీ సభ్యులు గిద్ద తిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఆరెకటిక రాష్ట్ర చైర్మన్ దాదా లక్ష్మీకుమారి, ముదిరాజ్ రాష్ట్ర సభ్యులు కె.పద్మావతి, మెడికల్‌బోర్డ్ రాష్ట్ర సభ్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు వై.నాగూర్ యాదవ్, కే.వెంకట్రామయ్య, ఎలికే రమణయ్య, జే.జయపాల్, టి.నాని, గిద్దా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో పేదలకు ఆరోగ్య భద్రత

- చికిత్స ఖర్చును రూ.25 లక్షలకు పెంచడం మరింత భరోసానిచ్చే అంశం
- నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ ఎమ్మెల్యే మానుగుంట


నూతన ఆరోగ్యశ్రీకార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: పేదలకు ఆరోగ్య భద్రతను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దీనిలో భాగంగానే ఆరోగ్యశ్రీ కింద చేసే వైద్యఖర్చును రూ.25లక్షలకు పెంచిందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. కోటారెడ్డినగర్ అర్బన్‌హెల్త్ సెంటర్‌లో మంగళవారం జరిగిన నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మారుతున్న జీవన విధానంలో భాగంగా ప్రస్తుతం అనేక అంతుపట్టని రోగాలు వస్తున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు వైద్య ఖర్చులకు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుమకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ కింద ఖర్చును రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారని చెప్పారు. దీనికి అనుగుణంగా ప్రస్తుతం డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయించుకునేందుకు హాస్పిటల్స్ పలు చిన్న చిన్న కారణాలతో చికిత్సను కాస్త ఆలస్యం చేసేవి అని, అయితే ప్రస్తుతం అటువంటి ఇబ్బందులను ప్రభుత్వం తొలగించిందన్నారు. రోగి ఇంటి దగ్గర బయలుదేరే ముందు 104 కాల్ సెంటర్ గానీ, ఆరోగ్యమిత్రకు గానీ సమాచారం ఇస్తే రోగి హాస్పిటల్‌కు చేరేలోపే అవసరమైన ఏర్పాట్లు కూడా చేస్తారని వివరించారు. అలాగే ఏ వ్యాధికి ఏ హాస్పటల్‌లో చికిత్స అందుబాటులో ఉంది అనే వివరాలు కూడా తెలియజేస్తారని చెప్పారు. ఆరోగ్యశ్రీ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకుంటే ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి సమాచారం పూర్తిగా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని, ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్‌క్లీనిక్‌లు, పట్టణ ప్రాంతంలో అర్బన్ హెల్త్‌సెంటర్లు ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రజలు ఎప్పుడైనా సరే ఈ హాస్పిటల్స్‌కు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. అక్కడ చికిత్స అందుబాటులో లేని నేపథ్యంలో పెద్ద హాస్పిటల్స్‌కి ఆరోగ్యశ్రీ కింద రిఫర్ చేస్తారని చెప్పారు. క్యాన్సర్ వంటి వ్యాధికి పూర్తిగా ఉచితంగా చికిత్స అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని వివరించారు. అలాగే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లోను చికిత్స పొందవచ్చునని తెలిపారు. వేల సంఖ్యలో డాక్టర్ల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందని, గతంలో మండల స్థాయిలో ఒక డాక్టర్ మాత్రమే ఉంటే ప్రస్తుతం నలుగురు డాక్టర్‌లు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఇటువంటి చర్యల వల్ల పేద ప్రజలకు వైద్యం మరింత సులభం అవుతుందని వివరించారు.

ఆసరా కింద సాయం

ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయించడమే కాకుండా రోగి కోలుకునే వరకు ఆరోగ్య ఆసరా పథకం కింద నగదు సాయం ప్రభుత్వం అందిస్తుందని, రోజుకు రూ.225ల నుంచి గరిష్టంగా రూ. 5000 వరకు సాయం అందిస్తుందని చెప్పారు. అలాగే గతంలో ఆరోగ్యశ్రీ కార్డు ఉంటేనే చికిత్స అందించేవారని, కానీ ప్రస్తుతం 72గంటల లోపు ఆరోగ్యశ్రీ కార్డును హాస్పిటల్‌లో అందించే సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. రిరిరిఅనంతరం లబ్ధిదార్లుకు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ ప్రియంవధ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కోటారెడ్డినగర్, జనార్దనకాలనీల అర్బన్‌హెల్త్ సెంటర్‌ల డాక్టర్‌లు డాక్టర్ బ్యూలాగ్రేస్, డాక్టర్ స్టెల్లాకారుణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో మెజార్టీ రావాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి బూత్‌లో మెజార్టీ రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో మంగళవారం మున్సిపాలిటీలోని 4,5 వార్డుల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గృహ సారథులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి బూత్‌లోని ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు నక్కా రామకృష్ణా, ఎర్రబల్లి దేవరాజ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చంద్రమౌళిశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

28న పృథులగిరిలో బహిరంగ వేలం

మర్రిపూడి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనృసింహ్మస్వామి ఆలయంలో 2024 ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 2025 జనవరి 31వ తేదీ వరకు పూజా సామగ్రి విక్రయం, తలనీలాలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కుకు ఈ నెల 28న పాదిలి నిర్మమహేశ్వర ఆలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు ముందుగా రూ.10 వేలు ధరావత్తు చెల్లించాలని సూచించారు. దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు కూడా వేలంలో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు.

అంతర్గత సీసీరోడ్లతో గ్రామాలకు మహర్దశ


సీసీరోడ్డుకు భూమిపూజచేస్తున్న హుసేన్‌రెడ్డి, నాయకులు

పామూరు: అంతర్గత సీసీరోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ పట్టనుందని వైఎస్సార్ పీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరగలదిన్నెలోని గడ్డమీద మంగళవారం మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు, ఉపాధి నిధులు రూ.5 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో జీజీఎంపీ, ఉపాధి నిధులతో ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణం చేస్తామన్నారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పిన్నిక రత్తయ్య, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎలికా అచ్చయ్య, నల్లబోతుల వెంగయ్య, కుర్రా మల్లికార్జున, మహిళలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం

గుడ్లూరు: కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ రాజశేఖరరావు అన్నారు. మండలంలోని మొగుళ్లూరు, బసిరెడ్డిపాలెం గ్రామాల్లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మంగళవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల బీమా పథకాలతో ప్రజలు చేరితే భవిష్యత్‌లో కుటుంబాలకు భరోసా లభిస్తుంది అన్నారు. రెండు గ్రామాల సర్పంచ్‌లు సూరే పద్మావతి, డేవిడ్, ఏఓ రవికుమార్, గృహనిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు, వీటీపీఆర్డీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అఫ్రఖుల్లాఖాన్‌కు ఘన నివాళి


అఫ్రఖుల్లాఖాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

కందుకూరు : ప్రముఖ ముస్లిం స్వాతంత్ర సమర యోధుడు అఫ్రఖుల్లాఖాన్ వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ యువనాయుడు షేక్ రహీం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు అఫ్రఖుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రహీం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల్లో అఫ్రఖుల్లాఖాన్ ఒకరని కొనియాడారు. మొదట భారతీయులం తరువాత ముస్లింలు అని చాటిచెప్పిన దేశభక్తుడని, ఆయన స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమని చెప్పారు. వక్ఫ్‌బోర్డు మెంబర్ షేక్ సంధాని, మౌల్వినజీర్, నయీమ్‌భాషా, వెంకటేశ్వర్లు, షబ్బీర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సన్మానోత్సవ సభ బుధవారం ఉదయం 10 గంటలకు జరగనుంది. ఈమేరకు స్థానిక పామూరు రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ఆఫీసు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన సభా స్థలిని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మంగళవారం రాత్రి పరిశీలించారు. మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నారు. సుమారు 10 వేల మంది సన్మాన సభకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార, సన్మాన సభకు ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకల కేక్ కట్, అనంతరం సెమిక్రిస్మస్ కేక్ కటింగ్ జరుగుతుందన్నారు. సీఎం జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పాస్టర్లకు, ఇమామ్, మౌజన్‌లకు దుస్తులు పంపిణీ చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ ఎంపీటీసీ జిలాని, సొసైటీ చైర్మన సంగు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, జేసీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు శ్రీ రాం సతీష్, నక్కా రామకృష్ణా, దాసరి మురళీ, సీహెచ్ కిషోర్, కే సుబ్బయ్య, రాజేష్ పాల్గొన్నారు.

పొగతోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


తోటలను పరిశీలిస్తున్న పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి లక్ష్మణరావు

టంగుటూరు: పొగతోటల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడి పొందవచ్చని పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు పేర్కొన్నారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలోని శివపురం, తూర్పునాయుడుపాలెం, మల్లవరప్పాడు తదితర గ్రామాల్లో పొగ తోటలను మంగళవారం పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి సిబ్బందితో కలిసి పరిశీలించారు. రైతులకు సస్యరక్షణపై సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, పొగాకు బోర్డు సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

పామూరు: మండలంలోని ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వైఎస్సాఆర్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. నుచ్చుపొదలో మంగళవారం రు.1.50 లక్షలతో డీప్‌బోర్ నిర్మాణం చేపట్టారు. ఈసందర్భంగా డీప్ బోర్ వేసేందుకు వారు భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. మండలంలో ఎక్కడైనా నీటి ఎద్దడి ఉంటే సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తమ దృష్టికి తేవాలన్నారు. త్వరలో జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా కార్యక్రమ పనులు కూడా పూర్తిచేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ గోళ్ల వెంకటేశ్వర్లు, పిన్నిక రత్తయ్య, పోతల రమేష్‌బాబు, కోలనీడి రామక్రిష్ణ, కొలూరి ఖాజారసూల్, కసిరెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.